**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది:29.03.2026** **సమయం:18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. దేశ సర్వతోముఖాభివృద్ధిలో యువశక్తి పాత్ర ఎంతో కీలకమైనదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. మన్ కీ బాత్ 132వ సంచికలో దేశ ప్రధాని ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.
2. అసెంబ్లీ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తున్నారనే కారణంతో బిఆర్ ఎస్ సభ్యులను ఈరోజు, రేపు శాసన సభ నుంచి స్పీకర్ సస్పెండ్ చేశారు.
3. ఆదిలాబాద్, నాగార్జున సాగర్ లలో 'ఉడాన్ పథకం' ద్వారా కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.
4. ఉద్యోగుల జవాబుదారీతనం, తల్లిదండ్రుల పోషణ, పర్యవేక్షణ బిల్లు – 2026 కు అసెంబ్లీ ఈ రోజు ఆమోదం తెలిపింది.

.......................................................

**మన్ కీ బాత్**

పశ్చిమా ఆసియాలో సంక్షోభ పరిస్థితుల వల్ల మనదేశం పై కూడా ప్రతికూల ప్రభావం ఏర్పడిందని, ఇదే తరహా క్లిష్ట పరిస్థితులను గతంలో మనం ఎదుర్కొన్నామని, వాటిని ధీటుగా అధిగమించగల శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు మన్ కీ బాత్ 132వ సంచికలో ఆయన ప్రసంగించారు. సమిష్టి శక్తితో, సామూహిక

చైతన్యంతో, మనకు ఎదురైన సవాళ్ళను అధిగమించాలని దేశ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో నుంచి పరిశీలించరాదని , వదంతులను నమ్మకూడదని, ప్రభుత్వం పై పూర్తి నమ్మకాన్ని కనబరచాలని ఆయన కోరారు.

**బైట్ 1 .......**

జల సంరక్షణను ఉద్యమ స్ఫూర్తితో కొనసాగించటం ద్వారా భావితరాల భవిష్యత్తును బంగారు మయం చేయవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జల సంచయ్ అభియాన్ కార్యక్రమం ప్రజలలో జలవనరుల సంరక్షణ పట్ల అవగాహనా పెంచిందని, గ్రామాలలో ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా వాన నీటిని భూమిలోకి ఇంకించి, భూగర్భ జల మట్టాలను పెంచడానికి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

**బైట్ 2........**

దేశ సర్వతోముఖాభివృద్ధిలో యువశక్తి పాత్ర ఎంతో కీలకమైనదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యువతరాన్ని సానుకూల దృక్పథం వైపు ముందుకు నడిపించడానికి మై యంగ్ భారత్ మై భారత్ సంస్థ విశేషమైన కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. బడ్జెట్ క్విస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా నిర్వహించిన క్విజ్ పోటీలో లక్షలాది మంది యువత పాల్గొని తమ విజ్ఞానాన్ని ప్రదర్శించారని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ 3..........**

ఆత్మనిర్భర్ భారత్ సాకారానికి మత్స్యకారులు కూడా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని, ప్రతి నిత్యం సముద్ర అలల్లో పోరాడుతూ తమ కుటుంబాలతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, వారు కృషి చేస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు.

**బైట్ 4...........**

టీ-20 వరల్డ్ కప్ లో భారత్ జట్టు చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేయటం ద్వారా ఈ మార్చి నెల క్రికెట్ క్రీడాభిమానులకు ఎంతో ఉత్సాహాన్ని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

**బైట్ 5.........**

జీవనశైలిలో మార్పులు చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగాకు ఎంతో ఆదరణ పెరుగుతోందని, యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

**బైట్ 6.........**

**రఘువీర్ రెడ్డి**

'మేరా యువ భారత్' పోర్టల్ ద్వారా నిర్వహించిన వ్యాసరచన పోటీలో "రైతు సంక్షేమం - దేశాభివృద్ధి" అనే అంశంపై తన అభిప్రాయాలను సూర్యాపేట జిల్లా నాగారం గ్రామానికి చెందిన కోట్ల రఘువీర్ రెడ్డి పంచుకున్నారు.

**బైట్....... కోట్ల రఘువీర్ రెడ్డి**

పీటీసీ నల్లగొండ జిల్లా.........

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనలను తెలియజేశారు.

**BYTES ......**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటలకు పున: ప్రసారమవుతుంది.

**సస్పెన్షన్**

తెలంగాణ అసెంబ్లీ కార్యకలాపాలకు ఆటంకం  కలిగిస్తున్నారనే కారణంతో  ఎమ్మెల్యేలు హరీష్ రావు, కే తారకరామారావు, సబితా ఇంద్రారెడ్డి,తలసాని శ్రీనివాస్ యాదవ్ తో సహా పలువురు బిఆర్ఎస్ సభ్యులను ఈరోజు, రేపు శాసన సభ నుంచి స్పీకర్ సస్పెండ్ చేశారు. అలాగే అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తన పై స్పీకర్ గడ్డం ప్రసాద్  ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వ్యవహారాన్ని ఎథిక్స్ కమిటీకి ఆయన సిఫార్సు చేశారు.

......డెస్క్

**రామ్మోహన్ నాయుడు**

ఆదిలాబాద్, నాగార్జున సాగర్ లలో "ఉడాన్ పథకం" ద్వారా కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

.....డెస్క్

**తల్లిదండ్రుల చట్టం**

ఉద్యోగుల జవాబుదారీతనం, తల్లిదండ్రుల పోషణ, పర్యవేక్షణ బిల్లు – 2026 కు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీని ద్వారా తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగి వేతనంలో ప్రభుత్వం 15 శాతం కోత విధించి ఆ నగదును తల్లిదండ్రుల ఖాతాలో జమ చేస్తుంది.

.......డెస్క్